నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

గురువారం 21
ఆగస్టు 2025

సీఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే జారె

దమ్మపేట, ఆగష్టు 20(నినాదం):
మండల పరిధిలోని గుండుగులపల్లి క్యాంపు కార్యాలయంలో అదే గ్రామానికి చెందిన కుంజా రాంబాబుకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైనా చెక్కును స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మాజీ సర్పంచ్ మడకం సుశీల రాజేష్, కాంగ్రెస్ నాయకులు ఆలమూరు కామేశ్వరరావు, వంకా జానకి రాముడు, సోయం దావీదు, బండారు కొర్రాజులు తదితరులు పాల్గొన్నారు.

దుకాణదారులు సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలి

మహాదేవపూర్ ఆగస్టు 20, (నినాదం):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపురం మండలంలోని కాళేశ్వరంలోని గోదావరినది తీవ్ర ఉధృతంగా ప్రవహిస్తుండడంతో గోదావరి ఘాట్ వద్ద దుకాణ దారులు ఖాళీ చేసి సురక్షిత ప్రాంతానికి తరలి వెళ్లాలని గ్రామ కార్యదర్శి సత్యనారాయణ మైకు ద్వారా ప్రచారం చేశారు. . గోదావరి క్రమేపీ పెరుగుతున్నందున బుధవారం నాటికి పుష్కర ఘాట్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేశారు. ఈనేపథ్యంలో రాత్రి వేళలో మరింత గోదావరి నది పెరిగే అవకాశం ఉన్నందున ముందు జాగ్రత్తగా గోదావరి ఘాట్ ఇరువైపులా ఉన్న దుకాణ యజమానులు దుకాణాలను ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు ప్రాంతాలకు వెళ్లాలని విజ్ఞప్తి చేశారు.

మెడికల్ షాపుల యజమానుల సమస్యల పరిష్కారానికి కృషి

-జిల్లా మెడికల్ షాప్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్‌కుమార్

వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 20(నినాదం) :
వనపర్తి జిల్లాలో మెడికల్ షాపుల యజమానుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని జిల్లా మెడికల్ షాపుల అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ అన్నారు. బుధవారం వనపర్తి పట్టణంలోని మెడికల్ షాపుల అసోసియేషన్ కార్యాలయంలో లీగల్ అడ్వైజర్ బాలయ్య, చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్ జైనీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ప్రకటించారు. నూతన అధ్యక్షునిగా సురేష్ కుమార్, సెక్రటరీగా మద్దిలేటి, ట్రెజరర్ గా మణికుమార్ ను ఎన్నుకున్నారు. తమపై నమ్మకంతో బాధ్యతలు, అవకాశం కల్పించినందుకు మెడికల్ షాపుల యజమానుల సమస్యల కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. పరిష్కారాన్ని కృషి చేస్తామని చెప్పారు.

నిషేధిత గడ్డి మందు పట్టివేత

మహదేవపూర్ ఆగస్టు 20, (నినాదం):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రంలోని మేడిగడ్డ వద్ద నిషేధించిన గడ్డి మందు (గ్లైటల్)ను మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం అందిన సమాచారం మేరకు అంబటిపల్లి గ్రామంలో పెట్రోలింగ్ చేస్తూండగా అనుమానా స్పదంగా తిరుగుతున్న వ్యక్తిని తనిఖీ చేయగా అతని వద్ద నిషేధిత గడ్డి మందు15 లీటర్లు ఉందని మహారాష్ట్ర నుండి అడవి ముత్తారం కు తీసుకెళ్తుండగా దానిని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

ప్రమాదవశాత్తు ఇల్లు దగ్ధం..

భారీగా ఆస్తి నష్టం

మల్హార్ ఆగష్టు 20 (నినాదం):
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ మండల కేంద్రంలో తాడిచెర్ల గ్రామం లో అయిత శ్రీనాథ్ ఇల్లు కిరణం దుకాణం రాత్రి 11:40 కి ప్రమాదవ శాత్తు అగ్ని ప్రమాదం లో పూర్తిగా కాలిపోయింది. బుధ వారం ఉదయం సంఘటన స్థలాన్ని కి తహసిల్దార్ రవి కుమార్, ఆదేశాల మేరకు డిప్యూటీ తహసిల్దార్ జూనియర్ అసిస్టెంట్.మహేష్, బాధితుని ఇంటిలోని వస్తువులు పరిశీలించ గా ఆస్తి నష్టం దాదాపు 5.28,000 గా నష్టం జరిగింది అని అంచనా వేయడం జరిగింది. బాధితుడు ప్రభుత్వం ఆదుకోవాలని ప్రాధేయపడ్డాడు సంఘటన స్థలానికి వచ్చిన గ్రామస్థులు బాధితుని పరామర్శించారు.

పేదల కాలనీలో తక్షణమే హెల్త్ క్యాంపులు పెట్టాలి

నర్సంపేట, ఆగష్టు 20(నినాదం):
వర్షాకాల సీజన్లో ప్రజలు ఎదు ర్కొంటున్న సమస్యలను పరిష్కరిం చడంలో అధికార యంత్రాంగం వైఫల్యం చెందిందని, పేదలు నివ సించే కాలనీలలో హెల్త్ క్యాంపులు పెట్టాలని ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ తెలి పారు. ఎంసిపిఐ (యు) కాశిబుగ్గ ఏరియా ముఖ్య కార్యకర్తల సమావేశం ఎల్బీనగర్ లోని కమ్యూనిటీ హాల్లో పోలేపాక రవీందర్ అధ్యక్షతన బుధవారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో అండర్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేక నీరు నిలిచి చెత్తాచెదారం పేరుకుపోయి దుర్గంధం వ్యాపిస్తున్నదన్నారు. దోమలు ఈగలతో సీజనల్ వ్యాధులు, ప్రబలుతున్న పట్టించుకునే నాధుడే లేడని కనీసం బ్లీచింగ్, ఫాగింగ్ సైతం చేయడం లేదన్నారు.తక్షణమే కనీస చర్యలు చేపట్టే విధంగా అధికార యంత్రాంగాన్ని పురమాయించాలని జిల్లా కలెక్టర్ ను డిమాండ్ చేశారు. అలాగే ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అర్హులైన పేదలకు అందే విధంగా చర్యలుచేపట్టాలన్నారు.అధికార పార్టీ కార్యకర్తల జోక్యాన్ని నివారించాలని కోరారు. లేకపోతే అర్హుల అందరితో ఆందోళన చేపట్టక తప్పదని హెచ్చరించారు. పేదల స్వాధీనంలో ఉన్న ప్రభుత్వ ఇంటి జాగాలకు పట్టాలిచ్చి రెగ్యులరైజ్ చేసి ఇండ్లు మంజూరు చేయాలన్నారు. పట్టణంలో పేదలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలను నిర్మించే విధంగా స్థానిక కార్యకర్తలు కృషి చేయాలని రమేష్ పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో పార్టీ జోన్ కార్యదర్శి పరిమళ గోవర్ధన్ రాజు, పోలేపాక రవీందర్, అనిల్, వెంకటేష్, సుదీర్, రఘుపతి,జిల్లా నగర సహాయ కార్యదర్శులు నర్ర ప్రతాప్ సుంచు జగదీశ్వర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి నగర నాయకులు ఐతమ్ నాగేష్ మహమ్మద్ మహబూబ్ పాషా ఉదయశ్రీ లత ఖలీల్ రాజు రాజు సుజలా దేవి స్థానిక కార్యకర్తలు పాల్గొన్నారు.

వరద నష్టాల నివారణకు చర్యలు తీసుకుంటాం

-రాష్ట్ర ఆబ్కారీ మధ్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, ఆగస్టు 20(నినాదం):
రాష్ట్ర వ్యాప్తంగా గత వారం రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా జరిగిన వరద నష్టాల నివారణకు అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఆబ్కారీ మధ్య నిషేధ, పర్యాటక, సాంస్కృతిక, పురావస్తు శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాసనమండలి సభ్యులు దండే విఠల్, జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, ఎస్.పి. కాంతిలాల్ , జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి, కాగజ్ నగర్ అటవీ డివిజన్ అధికారి సుశాంత్, జి. సి. ఓ. కొట్నాక తిరుపతి లతో కలిసి జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులతో వరదల వల్ల జరిగిన నష్టాల నివారణ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ జిల్లాలో గత వారం రోజులుగా కురుస్తున్న వర్షం కారణంగా ఏర్పడిన వరద నష్టాల నివారణపై అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో తక్కువ సమయంలో ఎక్కువ వర్షపాతం నమోదైనందున వాగులు, ఒర్రెలు, నదులు ప్రమాదకర స్థాయిలో ప్రవహించడంతో లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాలు జలమయం అయ్యా యన్నారు. పంచాయితీ రాజ్, రోడ్లు భవనాల శాఖల పరిధిలోని రహదారులు, కల్వర్టులు, వంతెనలు, లో లెవెల్ వంతెనల వద్ద అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోవడం కారణంగా ప్రజానీకానికి కొంత ఇబ్బంది జరిగిందని తెలిపారు. వర్షాల వల్ల జిల్లాలో దాదాపుగా ప్రాథమిక అంచనా ప్రకారం 6 వేల ఎకరాల పత్తి, 4503 ఎకరాల వరి, ఇతర పంటలకు నష్టం జరిగిందని, సుమారు 3 వేల 100 మంది రైతులు పంటలను నష్టపోయారని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి జరిగిన పంట నష్టం, రైతుల వివరాలు నమోదు చేసి పూర్తిస్థాయిలో నివేదిక సమర్పించాలని, సర్వే ప్రక్రియలు ఎలాంటి పొరపాటు జరగకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. జిల్లాలో పశు నష్టం, మేకలు, గొర్రెలు చనిపోవడం జరిగిందని, పశు వైద్యాధికారులు వాటి వివరాలతో నివేదిక రూపొందించి సమర్పించాలని, నిబంధనల ప్రకారం నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ పరిధిలోని రహదారులు కొంతమేర ధ్వంసం కావడం, అప్రోచ్ రోడ్డు కొట్టుకుపోయిన చోట త్వరగా మరమ్మత్తులు చేపట్టి రవాణాకు ఇబ్బంది లేకుండా చూడాలని తెలిపారు. భారీ వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్లు, గోడల వివరాలను అందించాలని తెలిపారు. అధికారులు సమన్వయంతో పని చేసి వరద ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పర్యటించి సహాయక చర్యలు చేపట్టాలని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ శాసనమండలి సభ్యులు దండే విట్టల్ మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రజానీకం చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలిపారు. జిల్లాలోని సిర్పూర్- టి లో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల భవనం శిథిలావస్థకు చేరడంతో అక్కడి విద్యార్థులను ఇతర గురుకుల పాఠశాలలకు తరలించడం ద్వారా ఇబ్బంది ఎదుర్కొంటున్నారని, సిర్పూర్ నియోజక వర్గంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు అటవీ శాఖ అడ్డు పడుతుందని, ఇండ్ల నిర్మాణాలు సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవ లక్ష్మి మాట్లాడుతూ ఇన్చార్జ్ మంత్రిగా బాధ్యతలు స్వీకరించి మొదటిసారిగా జిల్లాకు వచ్చినందున అభినందనలు తెలుపుతూ ఆసిఫాబాద్ నియోజకవర్గంలో రహదారుల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో
ప్రమాద బాధితులకు ఏ పరిహారం అందించారు

-పాక్స్ చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి

మహాదేవపూర్ ఆగస్టు 20, (నినాదం): గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన గోదావరి ప్రమాద బాధిత కుటుంబాలకు ఏ పరిహారం అందించారని మహాదేవ పూర్ పాక్స్ చైర్మన్ చల్ల తిరుపతిరెడ్డి అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ క్లబ్ ఆవరణలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు అవగాహనలేమితో మాట్లాడుతున్నారని గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వ హయాంలో లెంకలగడ్డ, కాళేశ్వరం, బెంగుళూరు వద్ద గోదావరి నదిలో చనిపో యిన బాధిత కుటుంబాలకు వారు కనీసం ఎలాంటి పరిహారం అందివ్వకుండా ఆరోపణలు చేస్తున్నారని, కరెంట్ షాక్ తో గురైతే 5 లక్షల నష్టపరిహారం అందుతుందని ఆయన తెలిపారు. గోదావరి నదిలో ప్రమాదవశాత్తు మరణించితే పరిహారం ఇవ్వడం సాధ్యం కాకున్నా మంత్రి శ్రీధర్ బాబు చొరవతో బాధిత కుటుంబాలకు తక్షణమే లక్ష రూపాయలు నష్టపరిహారం అందించారని ఆయన వివరించారు. అవగాహన లేమితో ఆరోపణలు సరికాదని ఆయన సూచించారు. ఈ విలేకరులకు సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కటకం అశోక్, వామన్ రావు, వెంకటరమణ, కడార్ల నాగరాజు, కోట సమ్మయ్య తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గర్భిణి మృతి కేసులో 7 గురు నిందితుల అరెస్ట్

-మహిళ భర్త సైతం అదుపులోకి
-లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరం
-వివరాలు వెల్లడించిన డిఎస్పి ప్రసన్నకుమార్

సూర్యాపేట ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం) :
మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన గర్భిణి మహిళ విజిత మృతి కేసును జిల్లా పోలీసులు ఛేదించారు. మృతురాలి కేసులో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించమని డిఎస్పి ప్రసన్నకుమార్ తెలిపారు. బుధవారం సూర్యాపేట సబ్ డివిజన్ డిఎస్పి కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో కేసు కు సంబంధించి వివరాలను వెల్లడించారు. మద్దిరాల మండలం గోరంట్ల గ్రామానికి చెందిన బయగల శ్రీను తన భార్య కడుపునొప్పితో బాధ పడుతుండగా తుంగతుర్తి సాయి బాలాజీ ఆసుపత్రికి తీసుకురాగా బిడ్డ అడ్డం తిరిగిందని చెప్పి వైద్యం చేయగా తీవ్ర అస్వస్థతకు గురై చనిపోయిందని పేర్కొన్నారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేయగా మృతురాలి భర్త మూడవసారి ఆడబిడ్డ సంతానం వద్దని చెప్పడంతో తాము అబార్షన్ చేశామని చెప్పడంతో మృతురాలి భర్త పై సైతం పోలీసులు కేసు నమోదు చేశారు. ఏ వన్ బండి శ్రీనివాస్ ఆర్.ఎం.పి , ఏ 2 బోయగల శ్రీను, ఏ 3 సంపేట అశోక్ ల్యాబ్ టెక్నీషియన్, ఏ4 పులి వీరభద్ర రావు, ఏ 5 తుమ్మచెర్ల అరుణ, ఏ6 పోలంపల్లి కల్పన, ఏ సెవెన్ పానుగంటి సతీష్ లను అరెస్టు చేశామని తెలిపారు . లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని ఎవరైనా పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గర్భవిచ్ఛిత్తికి సంబంధించి మందులు అమ్మిన సహకరించిన అటువంటి ఆసుపత్రులను మెడికల్ షాపులను మెడికల్ కౌన్సిల్ కు రిఫర్ చేసి సీజ్ చేస్తామని తెలిపారు. కేసును చేదించడంలో అద్భుతంగా పనిచేసిన సిఐ నరసింహారావు సిబ్బందిని అభినందించారు.

ధాన్యాన్ని శుభ్రపరచటానికి అధికంగా
ఆటోమేటిక్ యంత్రాలను కొనుగోలు చేయాలి

నల్లగొండ ప్రతినిధి ఆగస్టు 20(నినాదం):
నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ధాన్యాన్ని శుభ్రపరచేందుకుగాను జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులు, దొడ్డు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం శుభ్రపరిచే ఆటోమేటిక్ యంత్రాలను కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవిని ఆదేశించారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఆటోమేటిక్ ధాన్యం శుభ్రపరిచే యంత్రం పనితీరును పరిశీలించారు.వానకాలం సీజన్లో దాన్యం కొనుగోలు కేంద్రాల తో పాటు, మార్కెట్ యార్డులకు పెద్ద మొత్తంలో ధాన్యం వచ్చే అవకాశాలు ఉన్నందున ఈ సీజన్ లో ధాన్యాన్ని శుభ్రపరిచేందుకు, పూర్తి నాణ్యత ప్రమాణాలతో కొనుగోలు చేసేందుకుగాను ధాన్యం శుభ్రపరచే ఆటోమేటిక్ యంత్రాలు బాగాఉపయోగపడుతున్నందున జిల్లాలోని అన్ని వ్యవసాయ మార్కెట్ యార్డులు, సౌకర్యాలు ఉన్న పెద్ద ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వీటిని ఏర్పాటు చేయాలని చెప్పారు. ఇందుకుగాను తక్షణమే ప్రతిపాదనలు రూపొందించి ప్రభుత్వానికి పంపించేందుకు సమర్పించాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ధాన్యం శుభ్రపరిచే ఆటోమెటిక్ యంత్రం పనితీరును పరిశీలిస్తూ మూడు గంటల వరకు పనిచేస్తే ఖర్చయ్యే విద్యుత్తు, అలాగే సగం దినం, రోజు మొత్తం పని చేస్తే ఎన్ని యూనిట్ల విద్యుత్తు ఖర్చవుతుందో వివరాలు సమర్పించాలని కోరారు. సాధ్యమైనంతవరకు ఈ సీజన్ నుండే జిల్లా వ్యాప్తంగా వీటిని ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ,మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, డిఆర్ఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం,పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హరీష్ ,నల్గొండ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, తహసిల్దార్ రామకృష్ణ, ఎంపీడీవో సుధాకర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సుల ఏర్పాటు అభినందనీయం

చింతపల్లి, ఆగస్టు 20(నినాదం) పుణ్యక్షేత్ర దర్శనాల కోసం ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడం అభినందనీయమని స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు.దేవరకొండ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పుణ్యక్షేత్ర దర్శిని కరపత్రాలను బుధవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్కువ ఛార్జీలతో పాటు తక్కువ సమయంలో ఎక్కువ పుణ్యక్షేత్రాలను భక్తులకు దర్శించే అవకాశాన్ని కల్పించడం పట్ల దేవరకొండ డిపో అధికారులను ఆయన అభినందించారు. పుణ్యక్షేత్ర దర్శనంలో భాగంగా పేదవారికి సైతం అందుబాటులో ఉండే విధంగా చార్జీలను నిర్ణయించడం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు.దేవరకొండ ఆర్టీసీ డిపో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పుణ్య క్షేత్ర దర్శిని(యాత్రలు) పేరుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, రాష్ట్రాల్లోని ప్రముఖ పుణ్య క్షేత్రాలకు ప్రత్యేక బస్సులను నడపడంలాంటి వినూత్న కార్యక్రమాలతో ముందుకెళ్లడం అభినందనీయమన్నారు. ఆర్టీసీ అందిస్తున్న సేవలను దేవరకొండ, హాలియా ప్రాంత భక్తులు, ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు, అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, స్థానిక ప్రజాప్రతినిధులు, పలువురు జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

అనుమతి తప్పనిసరి

నూతనకల్ ఆగస్టు 20(నినాదం):
గణేష్ మండపాల కోసం నిర్వాహకులు తప్పనిసరిగా ముందస్తు అనుమతి తీసుకోవాలని బుధవారం స్థానిక పోలీస్ ఠాణా ఆవరణంలో నిర్వాహకులకు అవగాహన సదస్సు నిర్వహించారు.ఎస్సై నాగరాజు మాట్లాడుతూ... ప్రజలకు ఇబ్బందులు కలగకుండా,ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా మండపాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు.గణేష్ ఊరేగింపులో భాగంగా డీజే సౌండ్ సిస్టం వాడరాదన్నారు.దర్శనం కోసం వచ్చే భక్తులకు ప్రత్యేక ఏర్పాటు చేయాలని,గణేష్ మండపాల వద్ద మద్యం తాగడం, జూదం ఆడటం,అసభ్యకరమైన నృత్యాలు చేయడం, అన్యమతస్తులను కించపరిచేలా ప్రసంగాలు చేయడం నిషేధ మన్నారు.ఈనాటి కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగం జయసుధ,ఎంపీడీవో శశికళ,సీనియర్ అసిస్టెంట్ రామచంద్ర య్య,హెడ్ కానిస్టేబుల్ నారాయణ,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నాగం సుధాకర్ రెడ్డి, వివిధ శాఖ అధికారులు,మండప నిర్వహకులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

పాలకీడు ఆగస్టు 20(నినాదం):
బుధవారం :సూర్యాపేట జిల్లా పాలకీడు మండలంజాన్పాడు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం బిల్లులను చెల్లించుట కు లంచం అడిగి అవినీతికి పాల్పడుతున్న గ్రామపంచాయతీ సెక్రటరీ సస్పెన్స్ చేయడం హర్షనీయమని అతనిపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేయాలని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశించడం హర్షనీయమని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కందగట్ల అనంత ప్రకాష్ తెలిపారు. అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల అనుమతుల్లో అనర్హులకు కూడా మంజూరి అయ్యాయ ని ప్రజలు ఆరోపిస్తున్నారని అంతేకాకుండా ఇందిరమ్మ ఇండ్లలో కార్యదర్శి అవినీతి వెనుక పై అధికారులు మరియు అధికార పార్టీ నాయకుల ప్రభుత్వంలో ఉన్నదని ప్రజలు ఆరోపిస్తున్నారని ఆయన తెలిపారు నిజమైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు అందాలంటే ఇప్పటికైనా పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేసిన గ్రామాల్లో అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుని అర్హులకు ఇందిరమైన అందే విధంగా చూడాలని కోరారు.

బ్లడ్ గ్రూప్ నిర్ధారణ చేయించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత

మిర్యాలగూడ ఆగస్టు 20 (నినాదం) :
బ్లడ్ గ్రూప్ నిర్ధారణ చేసుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత కే.ఎన్.ఎం. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్.సి.సి. విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో బ్లడ్ గ్రూపు నిర్ధారణ పరీక్షలు నిర్వహించడం జరిగింది, బుధవారంబ్లడ్ గ్రూప్ పరీక్షల నిర్ధారణ ముఖ్య అవసరాన్ని గురించి కళాశాల ఎన్.సి.సి. సీ.టి.ఓ. డాక్టర్ గుమ్మడి నరేష్ మాట్లాడుతూ ఎన్.సి.సి. విద్యార్థులు అనేక సేవా కార్యక్రమాల్లో జాతీయ కార్యక్రమాల్లోను పాల్గొంటారు రక్తం అవసరమైన వారికి దానం చేయడానికి, తమకే అవసరం పడినపుడు స్వీకరించడానికి ప్రతి క్యాడెట్ తప్పనిసరిగా తమ రక్త పరీక్ష నిర్ధారణ చేసుకోవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కళాశాల ప్రిన్సిపల్ భీమార్జునరెడ్డి లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారి సేవా గుణాన్ని కొనియాడారు. ఎన్.సి.సి. విద్యార్థులు సమాజంలో సేవా భావాన్ని కలిగి ఉన్నట్లయితే ఉన్నతమైన సమాజాన్ని నిర్మించడం సులభం అవుతుందని అభిప్రాయపడ్డారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ వారు కళాశాలలో బ్లడ్ గ్రూప్ పరీక్షలు నిర్వహించడానికి కృషిచేసిన కళాశాల ఉద్యోగి శేఖర్ రెడ్డి ని కళాశాల సిబ్బంది అభినందించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ ప్రెసిడెంట్ బి. ఎం. నాయుడు కళాశాల విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కళాశాలలోని విద్యార్థులకు ఏ అవసరంలోనైనా తమ సంస్థ స్వచ్ఛందంగా సేవ అందిస్తుందని, బస్ పాసులు లేని విద్యార్థులకు బస్ పాస్ సౌకర్యాన్ని కూడా అందిస్తామని అని విద్యార్థులకు హామీ ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ మిర్యాలగూడ కార్యదర్శి కూటాల రాంబాబు, ఎనిగండ్ల లింగయ్య ,పందిరి వేణు మరియు కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ ఆగస్టు 20(నినాదం) : ప్రజల ఫిర్యాదులను సత్వరం పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. బుధవారం ఎమ్మెల్యే సూచన ప్రకారంస్థానిక సబ్ కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న ప్రత్యేక ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదులను స్వీకరించి మాట్లాడారు. ప్రత్యేక ప్రజావాణిలో సుమారు 20ఫిర్యాదులు అందగా వాటిలో మిర్యాలగూడ, వేములపల్లి, దామరచర్ల తహసీల్దార్లకు ఒకొక్క, ఐసిడిఎస్ పిఓ, మండల వ్యవసాయ అధికారి, విద్యుత్ డివిజనల్ ఇంజనీర్, ఎంపిడిఓ, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ అండ్ బి, పంచాయతీ రాజ్ ఎఇకి ఒకొక్క ఫిర్యాదు ఇచ్చారు. ఫిర్యాదులను ఎమ్మెల్యేతో కలిసి జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ స్వీకరించారు. దేవుడు అనుగ్రహించిన పూజారి కనికరించినట్లు

భీమవరం సూర్యపేట రోడ్డు పరిస్థితి ఉందని మొల్కపట్నం మాజీ ఎంపీటీసీ రెముడాల పరుశు రాములు ఫిర్యాదు చేశారు. భీమారం సూర్యాపేట రోడ్డుకు నిధులు మంజూరై 10 సంవత్సరాలైనా ఇంతవరకు రోడ్డు అసంపూర్తిగా ఉందని తక్షణమే కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకొని రోడ్డు పూర్తి చేసేలా చూడాలని మిర్యాల గూడ సబ్ కలెక్టర్ అమిత్, ఎమ్మెల్యే వినతి పత్రం సమర్పించారు. అనంతరం మాట్లాడుతూ నిరంతరం వాహనాలు తిరిగి మార్గాన్ని అధికారులు, గత పాలకులు పట్టించుకునే పాపాన పోవట్లేదని రోడ్డు అసంపూర్తిగా ఉన్న కారణంగా అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని ఆక్సిడెంట్లకు దారితీస్తుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే రోడ్డు పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. ప్రజావాణిలో తహసీల్దార్ ఎస్. సురేష్ కుమార్, డివిజనల్ పంచాయతీ ఆఫీసర్ రాఘవరావు ఎంపిడిఓలు ఎం. శేషగిరిశర్మ, డి. జితేందర్ రెడ్డి, ఎం.రమేష్, డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ కేసా రవి, మునిసిపల్ మేనేజర్ జి. జ్ఞానేశ్వరి, ఇంచార్జి ఎడిఎ డి. సైదానాయక్ లు పాల్గొన్నారు.

తూత నాగమణికి బీఆర్ఎస్ నాయకుల నివాళులు

కేసీఆర్ సహాయంతో కుటుంబానికి 5 లక్షల రూపాయల చెక్కు అందజేత

దమ్మపేట, ఆగష్టు 20(నినాదం): తెలంగాణ ఉద్యమ నాయకురాలు తూత నాగమణి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా ఈ క్రమంలో బుధవారం వారి దశదిన కర్మలో ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాత మధు, జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే రేగ కాంతారావు, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు, ఉప్పల వెంకటరమణ, దిండిగల్ రాజేందర్, తదితర నేతలు కలిసి పాల్గొని తూత నాగమణి చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ క్రమంలో కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యాన్ని నింపారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపకులు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ 5 లక్షల ఆర్థిక సహాయాన్ని చెక్కు రుపంలో పంపగా అట్టి చెక్కును బిఆర్ఎస్ నాయకులు నాగమణి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధు మాట్లాడుతూ తెలంగాణ

ఉద్యమంలో నాగమణి చేసిన కృషి మరువలేనిదనీ, అక్క చెల్లెల్ల అందరికి ఆమె ఆదర్శమన్నారు. తెలంగాణ కోసం ఎంతో కష్టపడ్డారని వారి చేసిన పోరాటాన్ని గుర్తు చేసుకున్నారు. ఆశయమనేదు గొప్పదని ఆ ఆశయం కోసం పోరాడిన మన నాగమణి చరిత్రలో నిలిచిపోతారనీ అన్నారు. అనంతరం రేగ కాంతారావు మాట్లాడుతూ నాగమణి తెలంగాణ కోసం ప్రతి ఉద్యమంలో ముందుండేవారనీ, పోరాటాలే తెలంగాణను తెచ్చాయని ఇలాంటి ఉద్యమ నాయకురాళ్ళ వల్ల మన కల నెరవేరిందన్నారు. అదేవిదంగా మెచ్చా మాట్లాడుతూ నాగమణి లేకపోవడం పార్టీకి తీరని లోటని, ఆమె చేసిన సేవలు కొత్త తరాలకు ప్రేరణగా నిలుస్తాయన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బొమ్మెర రామ్మూర్తి, పగడాల నరేందర్, రావు జోగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి దొడ్డ రమేష్, యుఎస్ ప్రకాష్ రావు, కాపు సీతామహాలక్ష్మి, సింధు, రాజు గౌడ్, సున్నం నాగమణి, దారా యగంధర్, అంకత ఉమా మహేశ్వరరావు, డా. భూక్యా ప్రసాద్, మోహన్ రెడ్డి, రావుల శ్రీను, జలగం వాసు, గాజుబోయిన ఏసుబాబు, బుడే,పాకనాటి శ్రీను,నారం శేఖర్, మండవ సత్య,గుమ్మడపు విష్ణు,వల్లేపు నాగేశ్వరరావు, కుకలకుంట కిషోర్, రాంబాబు, అనుదీప్, వేంపాటి భారత్,అబ్దుల్ జిన్నా, కునుసోతు చిట్టిబాబు తదితరులు ఉన్నారు.

బీసీల పట్ల కాంగ్రెస్‌కు ఉన్న చిత్తశుద్ధిని గ్రహించాలి

బీసీ అభ్యర్థిని ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టిన ఎన్డీఏ సర్కార్
బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్

కరీంనగర్, ఆగష్టు 20(నినాదం) : బీసీల అభ్యున్నతి పట్ల కాంగ్రెస్ పార్టీకి ఎలాంటి చిత్తశుద్ధి లేదని , ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా కనీసం ఒక బీసీ అభ్యర్థిని కూడా రెఫర్ చేయలేని దుస్థితిలో రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఉందనిబిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ ఘాటుగా విమర్శించారు . బుధవారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి, తెలంగాణకు చెందిన రిటైర్డ్ సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ సుదర్శన్ రెడ్డి పేరును అభ్యర్థిగా ప్రకటించారని తెలిపారు. ఏ రాజకీయ పార్టీకైనా, ఏ కూటమికైనా వారి ఇష్టానుసారం అభ్యర్థిని ప్రకటించుకోవచ్చనీ, . దీనిపై ఎవరికి అభ్యంతరం లేదన్నారు. అయితే, కాంగ్రెస్ పార్టీ చెప్పేది వేరు, చేసేది వేరు. ఆచరణలో చెప్పింది కనిపించడం లేదని, సమతుల్యత ఏమీ పాటించడం లేదని తెలిపారు.నిత్యం కాంగ్రెస్ పార్టీ బీసీ జపమే చేస్తోంది. కానీ అభ్యర్థుల ఎంపికలో మాత్రం ఈ రాష్ట్రంలో గాని, దేశంలో గాని ఒక్క ఓబీసీ అభ్యర్థి కూడా దొరకకపోవడం కాంగ్రెస్ పార్టీ దుస్థితిని బయటపెట్టిందన్నారు. రాహుల్ గాంధీ తానే ఓబీసీల ఉద్ధారకుడని చెప్పుకుంటున్నాడు. ఆయన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణనే రోల్

మోడల్ అంటున్నాడు. కానీ వీరి మాటలు, మాయమాటలే తప్ప ఆచరణలో ఏదీ జరగడం లేదని ఘాటుగా విమర్శించారు.కులగణన చేశామని గొప్పలు చెప్పుకుంటూ ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. కానీ ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని కూడా నిలబెట్టలేకపోవడం కాంగ్రెస్ పార్టీ అసలు స్వరూపాన్ని బట్టబయలు చేసిందన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్లు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, నిజానికి బీసీ వ్యతిరేక ధోరణి ప్రదర్శిస్తోందన్నారు. బీసీ అభ్యర్థిని ఉపరాష్ట్రపతిగా నిలబెట్టిన ఘనత ఎన్డీఏ ప్రభుత్వానిదేనన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, అలాగే ఆర్థికంగా వెనుకబడిన ఓసీలకు అండగా ఉండేది బిజెపి మాత్రమేన న్నారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఎరువుల కొరతను తీర్చడానికి కేంద్ర ప్రభుత్వం 50 వేల మెట్రిక్ టన్నుల యూరియాను తక్షణం అందించ డానికి చర్యలు తీసుకున్నందుకు ప్రధాని మోదీ ,కేంద్ర మంత్రులకు ఆయన ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు.

కోర్టు కేసులు పరిష్కరించి ఉపాధ్యాయుల

పదోన్నతుల షెడ్యూల్ ప్రకటించాలి

జమ్మికుంట,ఆగష్టు 20(నినాదం) : తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం తపస్ సభ్యత్వ అభియాన్ లో భాగంగా హుజురాబాద్ మండలంలోని సిర్సపల్లి, వెంకట్రావుపల్లి, పోతిరెడ్డి పేట, రాంపూర్, చెల్పూర్, హుజురాబాద్, బో ర్నపల్లి, సింగపూర్ మొదలైన గ్రామాలలోని వివిధ పాఠశాలల్లో కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా పలు పాఠశాలలను సందర్శించి వివిధ ఉపాధ్యాయ సమస్యలపై మాట్లాడుతూ ఉద్యోగ,ఉపాధ్యాయులకు క్యాష్ లెస్ హెల్త్ కార్డులను మంజూరు చేయాలని, ఉపాధ్యాయ పదోన్నతులకు సంబంధించిన కోర్టులలో పెండింగ్ లో ఉన్న వివిధ కేసులను యుద్ధ ప్రాతిపదికన ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని పదోన్నతుల షెడ్యూల్ వెంటనే ప్రకటించాలని, ఎస్ జి టి ఉపాధ్యాయులకు ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓటు హక్కు కల్పించాలని, ప్రభుత్వం హామీ ఇచ్చిన 10,000 పిఎస్ హెచ్ఎం పోస్టులను డీఈడీ, బీఈడీ ఎస్జీటీలచే భర్తీ చేయాలని పెండింగ్లో ఉన్న5 డిఏ లను విడుదల చేయాలని మరి యు పిఆర్సి రిపోర్టును తెప్పించుకొని అమలు చేయాలని ప్రభుత్వా న్ని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద జీతాలు ప్రతి నెల మొదటి తారీకున చెల్లించాలని, కేజీబీవీ లలో పనిచేస్తున్న సిబ్బందికి సమ్మె కాలానికి వేతనాలు చెల్లించాలని, అదేవిధంగా వారికి మినిమం టైమ్ స్కేల్ వేతనాలు చెటల్లించాలని డిమాండ్ చేశారు. స్పందించిన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తపస్ సంఘంలో సభ్యులుగా చేరారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యా య సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నమనేని తిరుపతిరావు, జిల్లా కార్యదర్శి రాచకొండ పవన్ కుమార్, లక్కాకుల రాంప్రసాద్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెల్లోజు అరుణ్ కుమార్, పైడాకుల సదయ్య, తోడేంగ సంపత్ కుమార్, బి తిరుమల, జి సమ్మిరెడ్డి, వి శ్రీనివాస్ పృథ్వీరాజ్ సింగ్, వెంకటేష్, ఎస్ రాజేందర్, ఎం శ్రీదేవి, యు సంపత్ రాజ్, మారుతి ప్రసాద్, దయాకర్, కే వెంకటేశ్వర్లు ప్రశాంత్ వెంకటప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

నేడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్రావు

పర్యటన, విజయవంతం చేయండి

బీజేపీ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్

చేవెళ్ల ఆగస్టు 20(నినాదం): బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు రాకను విజయవంతం చేయాలని బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ అన్నారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ....భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు చేవెళ్ల మండలంలోని చన్ వెళ్లి గ్రామం నుంచి భాజపా రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావు గురువారం చేపడుతున్న "పల్లెకు పల్లెకు భాజపా" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో పార్టీ శక్తిని పెంపొందించ డానికి, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి – సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడానికి ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఆయన తెలిపారు. గ్రామీణ సమస్యలను తెలుసుకోవడం, ప్రజలతో నేరుగా మమేకం కావడం భాజపా లక్ష్యమని చెప్పారు. ప్రతి గ్రామంలో పార్టీ కార్యకర్తలు చురుకుగా పాల్గొని, ప్రజలతో ఇంటింటికీ వెళ్లి కేంద్ర ప్రభుత్వం

అమలు చేస్తున్న పథకాలను వివరిస్తేనే ఈ కార్యక్రమం విజయవంతమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అదేవిధంగా శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో మహిళా సమ్మేళనం కార్యక్రమాన్నికి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు చేయుచున్నారు కావున పెద్ద ఎత్తునా పాల్గొని మహిళా సమ్మేళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు ఎన్ రామచంద్ర రావు, చేవెళ్ళ పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు రాజ్ భూపాల్ గౌడ్, చేవెళ్ల మాజీ శాసనసభ్యులు కేఎస్ రత్నం, బిజెపి సీనియర్ నాయకులు కంచర్ల ప్రకాష్ పాల్గొంటారని ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

కాల్వ సుజాతపై అసత్య

ఆరోపణలు మానుకోండి

వైరా ఆగస్టు 20 (నినాదం) : ఆర్యవైశ్యుల అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఆర్యవైశ్యుల ఎదుగుదల ధ్యేయంగా పని చేస్తున్న ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత పై అసత్య ఆరోపణలు చేస్తూ ఆర్యవైశ్యుల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడటం సరైనది కాదు పద్ధతి మార్చుకోవాలని ఆర్యవైశ్య సంఘం మరియు కాల్వ సుజాత అభిమాన సంఘం నాయకులు మిట్టపల్లి నాగి,గ్రాంథి ప్రవిణ్ అన్నారు.వైరాలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి ఒక ఆర్యవైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఆర్యవైశ్య ఆడబిడ్డను చైర్మన్ చేస్తే అభినందించాల్సింది పోయి నిధులు తేవడం లేదంటూ నిందలు వేయడం కరెక్ట్ కాదన్నారు.నిధుల కోసం ఆమె ఎంతో పోరాటం చేస్తుంది రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్యవైశ్యులకు ఏ విధంగా ఎలాంటి సౌకర్యాలు కల్పించాలని దానిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో పాటు మంత్రులతో నిరంతరం చర్చిస్తూ నిధులు రాబట్టేందుకు కృషి చేస్తుందని అలాంటి కల్వ సుజాత పై ఆరోపణలు మనుకోవాలని సూచించారు. ఇదే విధంగా ఆర్యవైశ్యుల ఆడబిడ్డపై నోరు జారితే ఆర్యవైశ్యులే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో.మిట్టపల్లి నాగేశ్వరరావు, మిట్టపల్లి రాఘవరావు,గ్రంథి ప్రవీణ్ కుమార్,మిట్టపల్లి శ్రీనివాసరావు,అనుములు భాస్కరరావు,తాటికొండ రాము, మైలవరపు శ్రీనివాసరావు,రాయల నాగేశ్వరరావు,కొణతం రాజారావు తదితరులు పాల్గొన్నారు.

షాబాద్‌లో స్వర్గీయ రాజీవ్ గాంధీ

జయంతి వేడుకలు

నివాళులర్పించిన జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్ మధుసూదన్ రెడ్డి

చేవెళ్ల ఆగస్టు 20 (నినాదం): భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకుని చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో లిరాజీవ్ గాంధీ"

జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయాల సంస్థల చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి ఆయన చేసిన సేవలు మరువలేవని, ప్రతి ఒక్కరూ ఆయన ఆశా సాధన కోసం కృషి చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్ మాజీ ఎంపీటీసీ కుమ్మరి చెన్నయ్య, గుండాల అశోక్, మాజీ సర్పంచులు నర్సింలు, మహేందర్ గౌడ్, లింగం, యాదగిరి, నాయకులు జంగయ్య,రాహుల్, సంజీవరెడ్డి, ప్రభాకర్ రెడ్డి, కిషోర్, సుభాష్, దయాకర్, మల్లేష్, శ్రీనివాస్,సూర్య, రాఘవేందర్, మహేష్, రఫిక్, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆదిత్యలో డయాబెటిక్ వైద్య శిబిరం విజయవంతం

జమ్మికుంట, ఆగస్టు 20 (నినాదం) : జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన డయాబెటిక్ ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. జమ్మికుంట మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు వైద్య శిబిరంలో షుగర్ వ్యాధి పరీక్షలు తో పాటు ఉచిత కన్సల్టలేషన్ అందించడంతోపాటు మందులను పూర్తిగా అందజేయడం జరిగింది. కార్పొరేట్ ఆసుపత్రిలకు దీటుగా గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఆదిత్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో మెరుగైన సేవలు అందించడంతోపాటు అనేకమైన వైద్య శిబిరాలు నిర్వహించి పేద ప్రజలకు సేవలను అందించడం జరుగుతుందని ఆసుపత్రి నిర్వహకులు ఎల్క దేవేందర్ రెడ్డి తెలిపారు.

ఘనంగా మాజీ ప్రధాని

రాజీవ్ గాంధీ జయంతి

దమ్మపేట, ఆగష్టు 20(నినాదం): భారతదేశ మాజీ ప్రధానమంత్రి కాంగ్రెస్ పార్టీ అగ్రనేత దివంగత రాజీవ్ గాంధీ జయంతి పురస్కరించుకొని బుధవారం గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అశ్వారావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు సభ్యులు జారె ఆదినారాయణ స్థానిక నాయకులతో కలిసి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.అనంతరం అయన మాట్లాడుతూ రాజీవ్ గాంధీ భారతదేశ యువ ప్రధానమంత్రిగా ఆధునిక భారత నిర్మాణానికి పునాది వేశారన్నారు. సమాచారం సాంకేతిక రంగంలో నూతన మార్పులు తీసుకువచ్చి విద్యార్థులు, యువతకు కొత్త అవకాశాలు అందించారన్నారు. ఆయన కలలే నేటి డిజిటల్ భారతానికి బలమైన పునాదిగా మారాయన్నారు. గ్రామీణ ప్రాంత అభివృద్ధికి పేదల సంక్షేమానికి ఆయన చేసిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.

నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి

కోదాడ,ఆగష్టు 20(నినాదం): వినాయక చవితి సందర్భంగా గణపతి మండపాల నిర్వహకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. పట్టణంలోని కాశీనాథం ఫంక్షన్ హాల్ లో బుధవారం కోదాడ సబ్ డివిజన్ పరిధిలోని గణేష్ ఉత్సవ కమిటీ శాంతి కమిటీ వారితో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డిఎస్పీ మాట్లాడుతూ... గణేష్ మండపాలను ఎవరికి, ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. గణేష్ మండపాల వద్ద సందర్శించే మహిళలపై యువతులపై ఈవ్ టీజింగ్ జరగకుండా చూడాలి. ప్రజలకు అసౌకర్యం కలగకుండా డీజే సౌండ్ పెట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాత్రి 10 గంటలకు లౌడ్ స్పీకర్లు ఆఫ్ చేయాలని కోరారు. డీజేలు పూర్తిగా నిషేధించమని తెలిపారు. మైక్ పర్మిషన్ కోసం సంబంధిత ఏ సి.పి ని సంప్రదించి తప్పనిసరిగా పరిమిషన్ తీసుకోవాలని కోరారు. విద్యుత్ సరఫరా ఆగకుండా వీధిదీపాలు వెలిగేటట్లు చూసుకోవాలి, షార్ట్ సర్క్యూటివ్ జరగకుండా మంచి నాణ్యత గల వైర్లను ఉపయోగించాలి. ప్రతి గణేష్ మండపం వద్ద ఉదయం వేళలో రాత్రివేళలో కమిటీ సభ్యులు ఉండాలి. మండపం వద్ద అసాంఘిక చర్యలు లేకుండా చూసుకోవాలి. ప్రతి గణేష్ మండలి దగ్గర విధిగా పాయింట్ పుస్తకం ఏర్పాటు చేసుకోవాలి. పోలీస్ అధికారులు తనిఖీ వచ్చినప్పుడు అందులో రాసి సంతకం చేస్తారు. అపరిచిత వ్యక్తుల కనిపిస్తే పోలీసులకు సమాచారం తెలియజేయాలన్నారు. యువకులు కోపతాపాలకు వెళ్లకుండా సంయమానం పాటించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, ఆర్డీవో సూర్యనారాయణ, టిపిసిసి డెలికేట్ చింతకుంట లక్ష్మీనారాయణ రెడ్డి, మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ,తహసిల్దార్ వాజిద్ అలీ, పట్టణ సీఐ శివశంకర్, కమిషనర్ రమాదేవి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జిలాని, పీస్ కమిటీ సభ్యులు ఎండి జబ్బర్, కనగాల నారాయణ, అల్తాఫ్ హుస్సేన్, నూనె సులోచన, సబ్ డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

ఆధునిక మౌలిక సదుపాయాలను ప్రజలకు

అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యం

: పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ

శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) : జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవన సముదాయంతో ఆధునిక మౌలిక సదుపాయాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యంగా పెట్టుకుందని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. బుధవారం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నూతనంగా నిర్మించబోయే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవన సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసి విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. గచ్చిబౌలి డివిజన్ పరిధి లోని జిపిఆర్ఏ క్వార్టర్స్ రోడ్డులో గల తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ బిల్డింగ్ ప్రాంగణంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నూతనంగా నిర్మించబోయే జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం భవన సముదాయం నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను అని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు

సౌకర్యవంతంగా ఉండేలా, పరిపాలనకు ఇబ్బంది లేకుండా జిల్లా రిజిస్ట్రార్, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు నిర్మించుకోవడం చాలా గొప్ప విషయం అని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తూ అన్ని హంగులతో, సకల సౌకర్యాలతో, ఆధునికతతో కూడిన కార్పొరేట్ స్థాయిలో రిజిస్ట్రార్ భవన సముదాయలు నిర్మాణం చేపట్టడం జరుగుతుందని అన్నారు. త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. గతంలో సరైన మౌలిక సదుపాయాలు లేక పేద మధ్య తరగతి కుటుంబాల నుండి ప్రతిఒక్కరూ రిజిస్ట్రార్ ఆఫీస్ కు వస్తే చేదు అనుభవం ఎదురుకోవాల్సిన పరిస్థితులు ఉండేవని, వాటిని అధికమించి ప్రజా పాలనలో భాగంగా 5 స్టార్ హోటల్ హైదాలో అన్ని సదుపాయాలతో రిజిస్ట్రేషన్ ఆఫీస్ నిర్మించడానికి తెలంగాణ ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు.

మార్వాడీలను జిల్లా నుంచి పంపించే కార్యాచరణ.!

మాదిగ జేఏసి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు వంగూరు జయశంకర్

నాగర్ కర్నూల్ ప్రతినిధి ఆగస్టు 20 (నినాదం) : నాగర్ కర్నూల్ జిల్లాలో మోసపూరితమైన వ్యాపారం చేస్తూ స్థానికులకు ఉపాధిని దూరం చేస్తున్న మార్వాడీలను జిల్లా నుంచి పంపించే భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని నాగర్ కర్నూల్ జిల్లా మాదిగ జేఏసీ అధ్యక్షులు వంగూరు జయశంకర్ అన్నారు. హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో మార్వాడి హటావో తెలంగాణ బచావో మూమెంట్ నిర్మాణ సభలో మాదిగ జేఏసీ వంగూరి జయశంకర్ నేతలు పాల్గొని తెలంగాణ బచావో మార్వాడి హటావో మూమెంట్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పిడమర్తి రవి ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాదిగ జేఏసీ జిల్లా అధ్యక్షుడు జయశంకర్ మాట్లాడుతూ. నాగర్కర్నూల్ జిల్లాలో ఉన్న కత్తీ వ్యాపారం చేసే మార్వాడీలను జిల్లా నుంచి పంపించే విధంగా భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని అన్నారు దాదాపు కొన్ని సంవత్సరాలుగా వ్యాపారం చేసుకుంటున్న స్థానికులు మార్వాడీల మోసపూరితమైన వ్యాపారాల చేతిలో బలై ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా అన్ని వర్గాల ప్రజలు సహకరించి తెలంగాణ బచావో మార్వాడి హటావో మూమెంట్ కు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు శివ నరేష్ సురేష్ మల్లేష్ విష్ణు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌కు పితృవియోగం

చేవెళ్ల ఆగస్టు 20(నినాదం): చేవెళ్ల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మద్దెల చింటుకు పితృవియోగం జరిగింది. ఆయన తండ్రి మద్దెల రామచంద్రయ్య(60) బ్రెన్ డెడ్ తో మంగళవారం మృతి చెందారు. ఎమ్మెల్యే కాలే యాదయ్య పలువురు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు భౌతికకాయాన్ని నివాలర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. రామచంద్రయ్య అకాల మరణం వారి కుటుంబ సభ్యులకు తీరని లోటని అన్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ మర్పల్లి కృష్ణారెడ్డి, చేవెళ్ల, మూడిమ్యాల సహకార సంఘం చైర్మన్లు దేవర వెంకట్ రెడ్డి, గోనె ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, పడాల రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్ గౌడ్, అత్తెల్లి అనంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డమీది పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ బ్యాగరి రాములు, మాజీ సర్పంచ్ దావల్ గారి గోపాల్ రెడ్డి, పడాల ప్రభాకర్, యువ నాయకులు డాక్టర్ మల్గారి వైభవ్ రెడ్డి, ఓబీసీ సెల్ అధ్యక్షులు సూర్యాపేట శ్రీనివాస్ గౌడ్, మాజీ డైరెక్టర్లు గౌండ్ల యాదయ్య, అబ్దుల్ గని, నాయకులు మంగలి యాదగిరి, దేవర కృష్ణారెడ్డి, తదితరులు ఉన్నారు.

వైభవంగా శ్రీమంతం వేడుకలు

మహేశ్వరం, ఆగస్టు 20 (నినాదం న్యూస్): యాకుత్ పురా నియోజకవర్గం గౌలిపురా డివిజన్ పరిధిలోని ఆర్యవైశ్య సంఘం లాల్ దర్వాజా అధ్యక్షులు శ్రీరామ్ కోటయ్య గుప్త కుమారుడు సాయినాథ్ నవ్యాల కన్యక పరమేశ్వర్ ట్రస్ట్ భవన్ హాల్లో అత్యంత వైభవంగా నవ్యాల సాయినాథ్ కు హైదరాబాద్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు లక్ష్మణ్ గుప్త, ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీధర మల్లికార్జున గుప్త, ఇరుకుల్ల నరసింహులు గుప్త, గుగ్గిళ్ళ అశోక్ కుమార్ గుప్త, గుబ్బ శ్రీనివాస్ గుప్త, ఇరుకుల్ల బిక్షపతి గుప్త, ముక్క శేఖర్ గుప్తా, పడకంటి వెంకటేశం గుప్త ఆధ్వర్యంలో శ్రీ మంతం మహోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథులుగా హాజరైన కుటుంబ సభ్యులు పెద్దలు స్నేహితులు బంధువులు అభిమానులు తో కలిసి వేడుకలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పెద్దింటి ఆడ బిడ్డల జీవితాల్లో సంతోషాన్ని నింపాలన్నారు. మహోత్సమైన వేడుకలు అత్యంత వైభవంగా మహిళలు ఆటల పాటల నృత్యా ల గాజులు చీరే అందించి శ్రీమంతం చేయడం ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు బంధువులు మిత్రులు కుటుంబ సభ్యులు అభిమానులు మహిళలు పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

వెజిటేబుల్ స్టోర్‌ని ప్రారంభించిన సొంటిరెడ్డి పున్నారెడ్డి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం 125 డివిజన్ రామ్ కి ఎదురుగా నవీన్ చౌదరి, వారి ధర్మపత్ని దివ్య చౌదరి నూతనంగా ఏర్పాటు చేసిన కూరగాయల అబ్బాయి విజిటేబుల్ స్టోర్ ను ప్రారంభించుటకు టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా స్టోర్ యాజమాన్యం మాట్లాడుతూ ఇటువంటి రసాయన ఎరువులు వాడకుండా పండించిన కూరగాయలను అతి తక్కువ ధరలో ప్రజలకు అందుబాటులోకి వచ్చే విధంగా ఈ స్టోర్ ను ప్రారంభించామన్నారు. సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ రసాయన ఎరువులు వాడకుండా ప్రకృతి సిద్ధంగా పండించిన కూరగాయలతో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతాయని అతి తక్కువ ధరలో మనకు అందుబాటులో ఏర్పాటు చేయడం అభినందనీయమని వివరించారు.

నిర్వాసితుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోండి

ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టు పర్యావరణ ప్రజాభిసేకరణ సభలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు

మణుగూరు ఆగస్టు 20 (నినాదం): భూములు కోల్పోయిన నిర్వాసితుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని వారికి న్యాయం చేసే దిశగా సింగరేణి కాలరీస్ సంస్థ యాజమాన్యం ప్రత్యేక స్వరవ చూపాలని పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. మణుగూరు సింగరేణి కాలరీస్ ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టు పర్యావరణ పరిరక్షణ ప్రజాభి సేకరణ కొరకు జరిగిన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. సింగరేణి విస్తరణ అభివృద్ధి కోసం ముందు తరాల పరిరక్షణ కోసం శతాబ్దాల కాలం నాటి భూములను కోల్పోతున్న నిర్వాసితుల అభిప్రాయాలను కచ్చితంగా సింగరేణి యాజమాన్యం పరిగణలోకి తీసుకొని వాళ్ళకి న్యాయం చేయాలని ఆయన స్పష్టం చేశారు. భూములు కోల్పోయిన నిర్వాసితులకు ఎకరాకు 22 లక్షల 50 వేల రూపాయలు, అలాగే గట్టు నెంబరు స్వాధిత భూ యజమానులకు ఎకరాకు 11 లక్షల రూపాయలు 18 సంవత్సరాల వయసు నిండిన స్త్రీ పురుషులు ఎవరైనా ఉన్న వారికి ప్యాకేజీ ఐదు లక్షల చొప్పున సింగరేణి ప్రకటించిందని ఆయన పేర్కొన్నారు. నిర్వాసితుల కు న్యాయం జరిగే విధంగా ఈ ప్రాంత వాసులకు కులాలకతీతంగా 30 లక్షల ప్యాకేజీ ఇవ్వాల్సిందిగా సింగరేణి కాలరీస్ కి ఆయన సూచించారు. ఈ ప్రాంతంలో తిర్లాపురం రామంజవరం విజయనగరం రాజుపేట గ్రామాలను నిర్వాసిత గ్రామాలుగా సింగరేణి యాజమాన్యం గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలో సింగరేణి విస్తరణ కోసం 1115.91 హెక్టార్ల భూమిని స్వాధీన పరుచుకునేందుకు సర్వే నిర్వహించారు. తద్వారా సాలి నా బొగ్గు ఉత్పత్తి 2. 10 మిలియన్ టన్నులు అత్యధికంగా 3.15 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి గాను ఓసి క్యాస్ట్ విస్తరణ గనులను విస్తరిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు వలన పర్యావరణ పై కాలుష్య నియంత్రణ ప్రభావం చూపే విధంగా ఉంటుందని ఆయన అన్నారు. దీనిపై గాలి నాణ్యత శబ్ద కాలుష్యం బ్లాస్టింగ్ ప్రకంపనలు పై నియంత్రణ చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ఈ పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక మార్గాలు పర్యవేక్షణ అధ్యయనం చేయాలని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రత్యేక నిధులు కేటాయించి ప్రజలు ప్రాణాలు కాపాడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. సింగరేణి కాలరీస్ ఓపెన్ కాస్ట్ విస్తరణ కోసం ప్రజలు కూడా హితోదికంగా సహకరించాలని ఆయన సూచించారు. మణుగూరు అంటేనే బొగ్గు నిల్వలు ప్రదేశం అని ఇక్కడి నుంచే దేశవ్యాప్తంగా బొగ్గు ఉత్పత్తి అధికంగా జరుగుతుందని ఇదే విషయాన్ని ప్రజలు కూడా గుర్తించాలని ఆయన అన్నారు. 50 సంవత్సరాల నుంచి మణుగూరు ప్రాంతంలో సింగరేణి సంస్థ కునష్టాలు అనేవి చవిచూడలేదని ఎప్పుడూ నాణ్యమైన బొగ్గు లభిస్తుందని ఈ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని స్థానికులు కూడా నిర్వాసితు గ్రామాలు కూడా సింగరేణి సంస్థకు సహకరించాలని ఆయన సూచించారు. నిర్వాసిత అన్ని గ్రామాలలో విద్య ,వైద్యము విద్యుత్, త్రాగునీరు అన్ని సౌకర్యాలకు సింగరేణి యాజమాన్యం బాధ్యత వహించాలని ఆయన సూచించారు. అనంతరం సింగరేణి స్థానిక జిఎం దుర్గం రామ్ చందర్ మాట్లాడుతూ మణుగూరు ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టు ద్వారా సాలీనా 2.10మి. టన్నులు అత్యధికంగా 3. 15 మి. టన్నులు సామర్థ్యం తో ప్రాజెక్టు స్థలము ప్రస్తుతము హెక్టార్ల నుండి 1115.91 హెక్టార్లకు పెంచడం ద్వారా బొగ్గు వెలికి తీయుటకు ప్రతిపాదించబడిందని అన్నారు. ఓసి విస్తరణ కోసం అటవీ భూమి 109.50 అటవీ ఏతర 1006.41 ప్రైవేటు భూమి 355.69, ప్రభుత్వం ద్వారా కేటాయించబడిన భూమి 650.72 మొత్తం ఈ ప్రాజెక్టు పరిధిలోకి 1115.91 హెక్టార్ల భూమిని సేకరించడం జరిగిందని జిఎం తెలిపారు. ఇందులో ఉపాధి అవకాశాలు సింగరేణి కాలరీస్ సంస్థ లిమిటెడ్ ద్వారా 172 మంది సిబ్బంది. కాంట్రాక్టు సిబ్బంది 550 మందిని తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రాజెక్టు మూలధనము 415.70 కోట్లు కేటాయించడం జరిగిందని జిఎం తెలిపారు. కేవలం పర్యావరణ పరిరక్షణ కోసం 25.65 కోట్లు కేటాయించగా, మొత్తం పర్యావరణ పరిరక్షణ కోసం 6.16 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని అని పేర్కొన్నారు. ఇందులో శబ్ద కాలుష్యము నీటి నాణ్యత భూగర్భ జలాల నాణ్యత ఉపరితల నీటి నాణ్యత పై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రాజెక్టు వలన పర్యావరణం పై కలుగు ప్రభావము కాలుష్య నియంత్రణ ఓపెన్ కాస్ట్ మైనింగ్ పద్ధతిలో డ్రిల్లింగ్ అండ్ బ్లాస్టింగ్ ఓవర్ బర్డన్ బొగ్గు లోడింగ్ పై ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు అని పేర్కొన్నారు. ముఖ్యంగా గాలి నాణ్యత పై ప్రభావం చూపే ప్రమాదం ఉందని గని కార్యకలాపాల వలన గాలిలో విస్తరించి p m10 మరియు p m2.5 దూళికణాలు ముఖ్యమైన వాయు కాలుష్యానికి కారణాలుగా ఉంటున్నాయని పేర్కొన్నారు. దీనిపై ధూళికనాలను అదుపు చేసేందుకు రోడ్లపై శాశ్వత మార్గాలపై నీటిని చల్లడం 28 కేఎల్ సామర్థ్యం గల మరియు 20 కేజీలు సామర్థ్యం గల ఏడు నీటి స్పిన్నర్లను గనులలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన అన్నారు. భారతదేశంలో పారిశ్రామిక రంగానికి ఆర్థిక అభివృద్ధి కోసం విద్యుత్ ఉత్పత్తి కోసం బొగ్గు చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తుందని బొగ్గు ధర్మల్ ప్లాంట్‌కు ప్రధాన శక్తి వనరు విద్యుత్ రంగా అవసరాలు తీర్చడానికి బొగ్గు డిమాండ్ గణనీయంగా పెరిగిందని అని పేర్కొన్నారు. అలాగే సిమెంటు స్పాంజి ఐరన్ కు మొదలైన పరిశ్రమల కొరకు ప్రధానంగా బొగ్గు అవసరం ఎక్కువగా ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం సమావేశంలో పలువురు రాజకీయ నేతలు ప్రసంగిస్తూ నిర్వాసితుల బాగోగులను చూడాల్సిన బాధ్యత సింగరేణి సంస్థపై ఉంటుందని అన్నారు. ఇప్పుడు ప్రకటించిన ప్యాకేజీ కంటే అదనంగా మరింత ప్యాకేజీ పెంచితే వారు బిడ్డల భవిష్యత్తు మెరుగ్గా ఉంటుందని అన్నారు. ముఖ్యంగా భూములు కోల్పోయిన నిర్వాసితులకు వారి కుటుంబ సభ్యులలో కుటుంబానికి ఒక్కరు చొప్పున సింగరేణిలో ఉద్యోగం కల్పించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు.

ఆదివాసీ హక్కుల పోరాట సంఘీభావ వేదిక ఆధ్వర్యంలో

గోడపత్రికల ఆవిష్కరణ

గుండాల, ఆగస్టు 20(నినాదం): బుధవారం "ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక" ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో గుండాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణ ముందు కొమరం భీమ్ - అంబేద్కర్ విగ్రహాల వద్ద గోడ పత్రికల ఆవిష్కరణ కార్యక్రమం ఆదివాసి ట్రైబల్ ఫోరం జాతీయ కన్వీనర్ ముక్తి సత్యం అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావేదిక ఉమ్మడి ఖమ్మం జిల్లా కోఆర్డినేటర్, తుడుం దెబ్బ జాతీయ కన్వీనర్ రమణాల లక్ష్మయ్య, తెలంగాణ ప్రజాఫ్రంట్ రాష్ట్ర కో- కన్వీనర్ మెంతెన సంజీవరావు లు పాల్గొని మాట్లాడారు. ఆదివాసీ హక్కులు, కార్పొరేటీకరణ, ఆపరేషన్ కగార్ హత్యాకాండ, కాల్పుల విరమణ ,పెసా తదితర ఆదివాసి చట్టాలు పరిరక్షించబడాలని, మావోయిస్టులు ,నక్సలైట్ల పేరుతో ఆదివాసి జాతి హననానికి పాల్పడుతున్న కేంద్ర ప్రభుత్వ పాశవిక నిర్బంధానికి వ్యతిరేకంగా ఈనెల 24న వరంగల్ లో జరుగుతున్న భారీ బహిరంగ సభకు ఆదివాసీ, ఇతర పీడిత ప్రజలు తరలిరావాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ భారీ బహిరంగ సభకు తెలంగాణ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ)అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ , ఆదివాసి హక్కుల కార్యకర్త సోనీ సోరీ, మానవ హక్కుల కార్యకర్త,సామాజిక న్యాయవాది బేలబాటియా ,పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఆదివాసి హక్కుల పోరాట సంఘీభావ వేదిక రాష్ట్ర కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ గడ్డం లక్ష్మణ్, సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ నుండి జేవి చలపతిరావు, మాస్ లైన్ నుండి పోటు రంగారావు, జాన్ వెస్లీ (సిపిఎం) రాష్ట్ర కార్యదర్శి, కూనంనేని సాంబశివరావు ఎమ్మెల్యే, (సిపిఐ)రాష్ట్ర కార్యదర్శి, ప్రొఫెసర్ హరగోపాల్ తదితర రాష్ట్ర ,జాతీయ స్థాయి నాయకత్వం పాల్గొని ప్రసంగించనున్నారని నాయకులు తెలిపారు. ఈ బహిరంగ సభ ప్రధానంగా మధ్య భారతంలోగల దండకారణ్య ప్రాంతంలోని ఆదివాసీల హననానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. ఎన్కౌంటర్ల పేరుతో అణిచివేస్తున్న ఆదివాసీల ఉద్యమకారుల జీవించే హక్కును రక్షించుకోవాలని, బస్టర్ లో ఏర్పాటు చేసిన వందలాది సాయుధ బలగాల క్యాంపులను వెంటనే ఎత్తివేసి కేంద్ర ప్రభుత్వం విప్లవకారులతో శాంతి చర్చలను కొనసాగించాలని, తక్షణం కాల్పుల విరమణను ప్రకటించాలని, భారత రాజ్యాంగం ఆదివాసి లకు కల్పించబడిన హక్కులన్నింటినీ అమలు చేయాలని, 1996 పెసా చట్టం 2006 అటవీ హక్కుల చట్టం ఫిఫ్త్ షెడ్యూల్ లను రక్షించుకోవడానికి పోరాటం ద్వారానే సాధ్యపడుతుందని వక్తలు స్పష్టం చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ , కమ్యూనిస్టు, వామపక్ష పార్టీల, ప్రజా సంఘాల ప్రధాన బాధ్యులు పాల్గొన్నారు..,తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షుడు రామటెంకి అశోక్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు అరెం నరేష్, మండల కార్యదర్శి , లాలు సారయ్య, వట్టం కన్నయ్య రాష్ట్ర ఉపాధ్యక్షులు తుడుం దెబ్బ, చింతా వెంకటేశ్వర్లు తుడుందెబ్బ భద్రాది కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి, రమణ బాబు, ఆదివాసీ సంక్షేమ పరిషత్ గుండాల మండల అధ్యక్షుడు, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కోరం శాంతయ్య మండల కార్యదర్శి, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఈసం పాపారావు, న్యూ డెమోక్రసీ చంద్రన్న వర్గం నుండి గుగులోతు రామచందర్, తెలంగాణ జనసమితి మండల అధ్యక్షుడు గొల్లపల్లి రమేష్, కొడెం వెంకటేశ్వర్లు తుడుం దెబ్బ రాష్ట్ర కార్యదర్శి, పూణెం శ్రీను రాష్ట్ర ప్రచార కార్యదర్శి, చింత వెంకటేశ్వర్లు, ఏఐటిఎఫ్ నుండి ఈసం కృష్ణ, ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కార్యదర్శి పరిషిక రవి, ఏ ఎస్ పి నుండి పూణెం రమణబాబు, పి వై ఎల్ డివిజన్ కార్యదర్శి సుగుణ రావు, కాంగ్రెస్ బసవయ్య, ముత్తయ్య ,రమేష్, మేకల సారయ్య, గొగ్గిల సాంబశివరావు, అరెం రామారావు, తదితరులు పాల్గొన్నారు.

పీడిఎస్‌యూ రాష్ట్ర స్థాయి శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

నిజామాబాద్ ప్రతనిధి, ఆగస్టు 20 (నినాదం) : ఈ నెల 30,31 తేదీలలో మంచిర్యాల జిల్లాలో కేంద్రంలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని పి డి.ఎస్ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ విద్యార్థులను కోరారు. నిజామాబాద్ నగరంలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో పి డి ఎస్ యూ ఆధ్వర్యంలో పి డి ఎస్ యూ రాష్ట్ర రాజకీయ శిక్షణ తరగతుల బ్రోచర్స్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం ఈ దేశంలో శాస్త్రీయ విద్య , కామన్ స్కూల్ విద్యా విధానం కోసం ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని 50 సంవత్సరాలుగా పోరాడుతుందని, దేశ విద్యారంగంలో కార్పొరేట్ సంస్కరణలను మరియు విద్యా వ్యతిరేక విధానాలను నూతన జాతీయ విద్య విధానం 2020 లో పొందుపరుస్తూ తీసుకువచ్చారని, తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయొద్దని అన్నారు.రాష్ట్రంలో విద్యారంగాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ నిర్వీర్యం చేస్తుందని, ప్రభుత్వ స్కూల్స్ నుండి యూనివర్సిటీల వరకు రాష్ట్ర బడ్జెట్ లో సరిపడ నిధులు కేటాయించలేక పోవటం వలన అభివృద్ధి కి నోచుకోలేకపోతున్నారని అన్నారు.ఈ నేపథ్యంలో కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యావ్యతిరేక విధానాలపై సామాజిక సైద్ధాంతిక రాజకీయ చైతన్యాన్ని అందించేందుకు, విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకొనుటకు ఆగస్టు 30,31 తేదీల్లో మంచిర్యాలలో జరిగే రాజకీయ శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నగర నాయకులు మనోజ్, సాయికిరణ్, దుర్గాప్రసాద్, ప్రసాద్,అరవింద్, వంశీ, అనన్య, మౌనిక, శ్రీజ,లావణ్య తదితరులు పాల్గొన్నారు.

ఫెడ్ బ్యాంక్ గోల్డ్ లోన్ కార్యాలయాన్ని ప్రారంభించిన నుడా చైర్మన్ కేశ వేణు

నిజామాబాద్ ప్రతినిధి, అగస్టు 20 (నినాదం) : నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఫెడ్ బ్యాంక్ గోల్డ్ లోన్ కార్యాలయాన్ని నుడా చైర్మన్ కేశ వేణు, టిపిసిసి ప్రధాన కార్యదర్శి రాంభూపాల్ లు చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఫెడ్ బ్యాంక్ గోల్డ్ లోన్ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. అనంతరం ఫెడ్ బ్యాంక్ గోల్డ్ లోన్ సంస్థ రీజినల్ మేనేజర్ దిలీప్ కుమార్ , ఏరియా మేనేజర్ గంగా ప్రసాద్ లు మాట్లాడుతూ ఫెడ్ బ్యాంక్ కు జాతీయస్థాయిలో 505 బ్రాంచ్ లు, తెలంగాణ రాష్ట్రంలో 39 వ బ్రాంచ్ గా నిజామాబాద్ జిల్లాలో మొదటి బ్రాంచ్ గా కంఠేశ్వర్ బైపాస్ లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. త్వరలో కామారెడ్డి, ఆర్మూర్, నిర్మల్ లో బ్రాంచ్ లను ప్రారంభించనున్నట్లు అయన తెలిపారు. తమ ఫెడ్ బ్యాంకు ఆధ్వర్యంలో హోమ్ లోన్స్, ప్రాపర్టీ లోన్స్ కూడా అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని నిజామాబాద్ జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ టీ యు జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్, నేషనల్ హెడ్ శైలేందర్ వాడే,జోనల్ మేనేజర్ దేవేందర్ వ్యాస్, బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, బ్రాంచ్ సిబ్బంది శ్వేత, సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ..

సిసి రోడ్లను సకాలంలో పూర్తిచేయాలి

సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవంలో కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (నినాదం): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం125 డివిజన్ ఒక్షిత్ హిల్స్ వ్యూ కాలనీ రోడ్ లో పాదచారులకు ఇబ్బంది కలుగుతుందని స్థానికులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని కలిసి సమస్యను వివరించారు. అందుకు వెంటనే స్పందించిన కొలను హనుమంత రెడ్డి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్డు కొరకు రూ.55 లక్షల నిధులను మంజూరు చేయించారు. బుధవారం సీసీ రోడ్డు పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథులుగా పాల్గొని పనులు ప్రారంభించారు.అనంతరం కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ కొలను హనుమంత రెడ్డిని శాల్వాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు దమ్మని శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, అమీర్, అఫ్జల్, నరేష్, సోమిరెడ్డి, నాయుడు, విజయ్, కుమార్, అరుణ, సురేందర్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఘనంగా రాజీవ్‌గాంధీ జయంతి వేడుకలు

కుత్బుల్లాపూర్, ఆగస్టు 20 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలను హనుమంత రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అంనతరం ఆయన మాట్లాడుతూ దేశంలో సాంకేతిక విప్లవానికి నాంది పలికింది రాజీవ్ గాంధీనే అన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశాల సరసన భారత దేశాన్ని నిలిపిన ఘనత ఆయనదేనని గుర్తుచేశారు. దేశంలో బీదరికాన్ని పారద్రోలి సమసమాజ స్థాపనకు ఆయన చేసిన కృషి ఎప్పటికి మరవలేమని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బహదూర్ పల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, ఐ ఎన్ టి యు సి నాయకులు నర్సింగ్ రావు, మల్లికార్జున్ , శామీర్పేట్ ప్రకాష్ , ఎండి ఉస్మాన్, షఫీ, దుడ్డు రాహుల్, శైలజ, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

వైరా రిజర్వాయర్‌ను పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలి

వైరా ఆగస్టు 20 (నినాదం): వైరా నియోజకవర్గ కేంద్రంలోని రిజర్వాయర్ పర్యాటక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ పరిశీలించారు. ఈ సందర్భంగా రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతం గుట్టలను బోటింగ్ ప్రాంతాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పర్యాటకశాఖ అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆనకట్ట సమీపంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రిజర్వాయర్ ఆనకట్ట సమీపంలోని పర్యాటక ప్రాంతాన్ని టూరిజం శాఖ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతరం మత్స్యశాఖ విత్తన కేంద్రాన్ని కలెక్టర్ అనుదీప్ ఆకస్మిక తనిఖీ చేశారు మత్స్య శాఖ విత్తన కేంద్రంలో మౌలిక వసతులు కల్పించాల